అద్దం మీద ఆవగింజ

గూడవల్లి భాస్కర్

ఆలుమగల మధ్య తగవు 'అద్దం మీద ఆవగింజ' అంటారు. కాని, శారదా మోహనుల మధ్య వచ్చినతగవుమాత్రం అల్లాటిది కాదు. పైగా ఆ తగాదామూలంగా అనవసరపు ఆర్భాటం చాలా జరిగింది. అసలు తగాదాకయినా అట్టే పెద్దకారణం ఏమీ లేదు. ఎవరన్నా విన్నా నవ్విపోతారు కూడా: ఏం జరిగిందంటే—

రాత్రి 8 గంటలవుతుంది. శారద భోజనానికి పిలిచింది. మోహనరావు వచ్చి పీటమీద కూర్చున్నాడు. తను చేయమన్న బంగాళాదుంపల వేపుడు తప్పనిసరిగా చేసుంటుందని అతని నమ్మకం. నోరు తెగ వూరిపోతోంది. కాని శారద పళ్ళెంలో వంకాయకూర వేసింది. ఆ కూర చూడగానే మోహనరావు ముఖమంతా ముడుచుకుపోయింది. జిహ్వ చివుక్కున పీక్కుపోయింది.

"బంగాళాదుంపలవేపుడు చేయలేదా...?" అన్నాడు మోహనరావు, ముఖం పైకెత్తి కళ్లు ఎర్రచేస్తూ.

"ఊఁహూఁ..." అన్నది శారద ముక్తసరిగా.

"ఏం చేత?" అన్నాడు మోహనరావు, మంచినీళ్ళ గ్లాసు జానెడు పైకెత్తి నేలమీదికి దభేల్న పడేస్తూ.

"గ్లాసు బద్దలు చేసుకుంటా రెందుకూ," అన్నది శారద పరుషంగా.

"విదేశీ సోప్ తెమ్మంటే, ఈ పాడు సబ్బు ఎందుకు తెచ్చారూ?" అన్నది మళ్ళీ, బరిలోకి దిగుతూ.

"నాకు తెలియక అడుగుతాను, సబ్బుకి కూరకీ సంబంధం ఏమిటీ?" అన్నాడు మోహనరావు నిగ్గతీస్తూ. అప్పటికే కారం రాసుకున్నట్లుగా వున్నది మోహనరావుకు.

"అవును నే తెమ్మన్న సబ్బు తేలేదు కాబట్టి, మీరు వండమన్న కూర నేను వండలేదు" అన్నది శారద, అక్కడినుంచి వంటగదిలోకి వెళ్ళిపోతూ.

మోహనరావు, పీట మీదే కూర్చొని కొంతసేపు మథనపడ్డాడు. కోపంతో కుతకుతలాడిపోయాడు. ఆవిడ కోరిన సబ్బు తేనందుకు, కూర చేయకపోవటం ప్రాయశ్చిత్తం అన్నమాట!...ముందున్న అన్నపు పళ్ళేన్ని గోడకు కొట్టి, గబగబా బయటకు వచ్చేశాడు.

బయట చీకటి దట్టంగా అలుముకుంది. మునిసిపల్ దీపాలు వాటి శక్తికొద్దీ చీకటిని తరిమికొడుతున్నాయి. మోహనరావుకి ఆకలి దహించుకుపోతోంది. దగ్గరలో వున్న ఒక హోటలుకు పోయి భోజనం చేశాడు. మితిమీరిన ఉద్రేకంలో వుండటంచేత భోజనం ఏమీ సహించలేదు. టైమ్ చూసుకొంటే పదిగంటలయింది; మనస్సేమీ బాగుండలేదు. రెండో ఆట సినిమా చూడొచ్చు ననుకున్నాడు. వెళ్ళి సినిమాచూసి ఒంటిగంటకి యింటికి చేరుకున్నాడు. ఆ రాత్రికి ఎంతో ప్రయత్నంమీదగాని నిద్రపట్టలేదు.

ఉదయాన్నే లేచి కాలకృత్యాలు తీర్చుకొని, స్నానానికి తనే నీళ్లు తోడుకొని స్నానం చేశాడు. రోజూ శారదే నీళ్లు తోడేది. ఈరోజున శారద నీళ్లు తోడనూలేదు, తను తోడమని అడగనూలేదు. స్నానం చేశాక, పోయి కుర్చీలో కూర్చొని ఆఫీసు కాగితాలు చూసుకొంటున్నాడు. కాని మనస్సుమాత్రం "కాఫీ" మీదకే లాగుతోంది. అప్పటికే 'కాఫీ' టైమ్ మించి అరగంటయింది. శారద అసలు కాఫీ తయారుచేస్తోందో లేదో? పోయి హోటల్లో తాగటమా? లేక కొంతసేపు వేచివుండటమా?

శారదగది మండిగందాకావచ్చి, తలుపుచాటుగా తనేమీ కనుపించకుండా నిలుచుని 'కాఫీ' గ్లాసు గదిలోకి నెట్టి వెళ్ళిపోయింది. మోహనరావు 'కాఫీ' కేసి కాసేపు కోపంగా చూసిచూసి, గబుక్కున గొంతులో పోసుకొని, పదిగంటలదాకా తన పని చూసుకున్నాడు. ఆఫీసు టైమ్ అయింది. ఇంకా భోజనం చేయలేదు. ఏమాత్రం ఆలశ్యంచేసినా ఆఫీసర్ చేత చివాట్లు తప్పవు. ఏమీ

తోచక గదిలో అటూ ఇటూ పచార్లుచేస్తున్నాడు. శారద తలుపు ప్రక్కగావచ్చి అతని ముందు ఒక చీటీ విసిరేసి, గిరుక్కున తిరిగి వెళ్ళిపోయింది. మోహనరావు చీటీ తీసుకొనిచదువుకున్నాడు: "భోజనం తయారయినది-వచ్చిభోజనం చేయవచ్చు" అని వంకరటింకర అక్షరాలతో వ్రాసివుంది ఆ చీటిలో.

మోహనరావుపోయి పీటమీద కూర్చొన్నాడు. అంతకు ముందే, పళ్లెంలో అన్నంపెట్టి కూరలు, యితర భోజ్యాలన్నీ రకరకాల గిన్నెల్లోపెట్టి పళ్లెంచుట్టూ పేర్చివున్నాయి. అంటే, తనకేమి కావాలన్నా శారదను పిలవకుండానే, భోజనం పూర్తిచేసి వెళ్లిపోవాలన్నమాట! తను పలకరించినా ఆవిడ పలకదలచలేదు కాబోలు. సరే, కానీ! - తనుమాత్రం తక్కువ తిన్నాడా? ఎన్నాళ్లు ఇట్లా జరుగుతుందో చూద్దాం - అని మనస్సులో అనుకున్నాడు. గబగబా భోంచేసి, కోటు తొడుక్కొని ఆఫీసుకు వెళ్లిపోయాడు.

* * *

భార్యాభర్తల మధ్య మాటా పలుకు లేకుండా మూగనోము బాగా ప్రజ్వరిల్లిపోయింది. ఒకరికొకరు చీటీలు వ్రాసి యిచ్చుకోటంతో దైనందిన అవసరాలు గడిచిపోతున్నాయి. నిత్యమూ భార్యపంపే 'టపా' సింహావలోకనం చేసుకోవటం, వాటికితగినసమాధానాలు వ్రాయటం, మోహనరావు దిన



శారద తలుపుప్రక్కగావచ్చి అతనిముందు ఒక చీటీ విసిరేసి గిరుక్కున తిరిగి వెళ్లిపోయింది.

'జై హింద్'

చిత్రకారుడు: అల్లమోలు కొండలరావు, గునుపూడి.

★ అద్దంమీద ఆవగింజ ★

చర్యలో ప్రధానపాత్ర వహించింది.

మామూలు ప్రకారం ఉదయాన్నే లేచి, డ్రాయరుమీదవున్న చీటీలను కడు శ్రద్ధగా చదువుకున్నాడు:

"ఇవ్వాళ్టితో బియ్యం పూర్తిగా నిండుకొన్నాయి. వెంటనే తేకపోతే పస్తుపడుకోవలసివస్తుంది"

"ఇస్త్రీచాకలిది డబ్బులకి రోజూ ధామ్ ధూమ్‌లు చేస్తూవుంది. దానికి మూడున్నరదాకా యివ్వవలసియున్నది"

"ఫేస్ పౌడర్" అయిపోయింది. ఒకటిన్నూ తప్పక తేవాలి."

"బజారులోకి కొత్తరకం పట్టుచీర వచ్చింది. ఆ చీరెకుగాను, నాకు ముప్పైరూపాయలు కావాలి"

మోహనరావు అన్నిటికీ తగు సమాధానాలు వ్రాసి డ్రాయర్ మీద పెట్టేశాడు. ఇంకా కొద్దిపాటి ఆఫీసుపని వుంటే - అది చూచుకున్నాడు. ఆఫీసుటైమ్ కావటంచేత, భోజనానికి ఉపక్రమించాడు. మామూలుప్రకారం ఒకపీట - పీట ముందు పళ్లెం - పళ్లెంచుట్టూ కూరల గిన్నెలూ పేర్చి వున్నాయి. కూరలు కలుపుకుంటే గొడ్డుకారం కలుపుకున్నట్లుగా వున్నాయి. రుసరుసలాడుతూ సగంలోనే లేచి ఆఫీసుకు వెళ్లిపోయాడు.

భర్త రుసరుసలాడినందుకు శారద ఏమీ చలించలేదు. సగం అన్నం తిని లేచిపోయినందుకు, ఏమాత్రం నొచ్చుకోనూలేదు. కావాలనే శారద కూరల్లో ఉప్పో, కారమో ఎక్కువ వేస్తోంది. ఈ కూరలు తినలేక తనభర్త, నిదానిగి ప్రాధేయపూర్వకంగా పలకరించి రాజీకి వస్తాడేమోనని ఆశపడింది.

భర్త ఆఫీసుకు వెళ్లిపోయాక, తన గదిలోకి పోయి భర్త వ్రాసిపెట్టిపోయిన చీటీ చదువుకుంది:

"నిన్న చేసిన కూరలో ఉప్పు ఎక్కువగా వుంది. కావాలనే ఎక్కువవేస్తున్నావేమో నాకు తెలియదు. కూరలు ఇట్లాగే తయారుచేసేట్లయితే, నేను హోటల్లో భోజనం చేయాల్సి వుంటుంది".

"ఇవ్వాళ్టి కాఫీ"లో పంచదార ఎక్కువగా వుంది. ఇంతింత పంచదారవేస్తే నేను త్రాగలే" నని నీకూ తెలుసు."

"నీ వడిగిన చీరెకు నాదగ్గర డబ్బులేదు. ఎంత జీతం వచ్చేవాడికయినా, బజారులోకి వచ్చిన ప్రతి కొత్తరకం చీర కొనటం అసాధ్యం."

"ఫేస్‌పౌడర్ టిన్ను యివ్వాళే తెస్తానని వాగ్దానం చేయలేను. నెల జీతం వచ్చాక చూద్దాం."

"బియ్యానికీ - ఇస్త్రీ చాకలికీగాను, పది రూపాయలు ఈ డ్రాయరులో పెడుతున్నాను."

చీటీ చదువుకున్నాక భర్తమీద మించి ఉక్రోషం వచ్చింది శారదకు. ఇంత కటువుగా సమాధానం యిస్తారా? తనుమాత్రం అంత కటువుగా సమాధానం వ్రాయకూడదూ? వెంటనే శారద వాటికి సమాధానం వ్రాయటం మొదలుపెట్టింది:

"కూరలో ఉప్పు ఏమాత్రమూ

(54-వ పేజీ చూడుడు)

★ అద్దంమీద ఆవగింజ ★

(38 వ పేజీ తరువాయి)

ఎక్కువ కాలేదు. మీ నాలుక బహుశా పూర్తిగా ఉప్పెక్కిపోయి వుంటుంది. నాకు చేతనయినట్లు నేను వండుతున్నాను. అంతకంటే బాగా వండటం నాకు చేతగాదు."

"'కాఫీ'లో పంచదార రోజు మాదిరిగానే వేశాను. తమరు కాఫీలో పంచదార హఠాత్తుగా తగ్గించేసినట్లు నాకేమి టెలిగ్రామ్ రాలేదు."

"మీ కెప్పుడో జీతం వచ్చాక, 'ఫేస్ పౌడర్' తెస్తానంటే కుదరదు. వెంటనే తేవాలి."

"చీరెకు నాదగ్గర డబ్బు లే' దంటే నేనేమీ ఒప్పుకోను. అప్పు చేసి అయినా డబ్బు తెచ్చి యివ్వాలి. మీరు వెంటనే చీరెకు డబ్బు యివ్వకపోతే, నేను మా పుట్టింటికి వెళ్ళిపోవాల్సివుంటుంది."

సాయంత్రం ఆఫీసునుంచి రాగానే భార్య వ్రాసిన చీటీని చదువుకున్నాడు మోహనరావు. చీరెనెపంతో పుట్టింటికి వెళ్ళిపోతానని బెదిరిస్తుందా?... బెదిరించనీ! అదెంతవరకు సాగుతుందో చూద్దాం! పళ్ళు పటపటా కొరుక్కున్నాడు మోహనరావు.

ఆ రాత్రినుంచే హోటల్లో భోజనం చేయటం మొదలెట్టాడు. రెండు మూడు రోజులు వేచివుంది శారద, చీర తెచ్చి రాజీకి వస్తాడేమోనని. చీరె తేనూ లేదు: ఇంట్లో భోజనం చేయనూ చేయటం లేదు. పుట్టింటికి వెళ్లుతున్నట్లుగా ఒక చీటీ వ్రాసి, అక్కడ పెట్టి పుట్టింటికి వెళ్ళిపోయింది.

* * *

శారద యింటికి రాగానే 'ఒక్కదానివే వచ్చావేమే?' అని తల్లి అడిగింది. 'మీఅల్లుడుగారికి ఆఫీసు పని వత్తిడిగా వుందిట. రావటానికి వీలుపడలేదు' అని ముక్తసరిగా సమాధానం చెప్పింది శారద. ఇంత స్వల్ప విషయంమీద భర్తతో పోట్లాడి యిక్కడకు వచ్చానని ఎట్లా చెప్పకుంటుంది మరి! ఎటు తిరిగీ భర్త, తనకోసం పది పదిహేను రోజులు గడిచాక రాకపోతారా అని ఆవిడ ధీమా.

వచ్చినదగ్గరనుంచి తమ్ముడు చెల్లాయిలతో కబుర్లు చెపుతూ రోజులు గడిపేస్తోంది. కానీ హఠాత్తుగా ఒకరోజున దిగులు పుట్టకొచ్చింది. నెల రోజులయినా ఆయన రాకపోగా, ఉత్తరం ముక్కయినా వ్రాయలేదు. ఇట్లా ఎన్నాళ్ళు? పంతాలకుపోయి పండంటి కాపురం బగ్గిపాలు చేసుకోవటం అవుతుందేమోనని భయంవేసిపోయింది శారదకి.

ఐనా, తన పిచ్చిగాని, భర్త తనని మొదటినుంచీ ఎంత ప్రేమగా చూడలేదూ? తను అడిగిందే తడవుగా ఎన్ని వస్తువులో తెస్తుండే వారు కాదూ? తియ్యతియ్యగా కబుర్లు చెప్పకొంటూ హాయిగా కాలం గడిచిపోతుండేది. ఏదో, తను కోరిన విదేశీ సోప్ తేలేదనుకో? తను వెంటనే ప్రతీకారం చేయాలా? తనకు విదేశీ సబ్బే కావాలని తిరిగి అడిగితే తెచ్చేవారు కాదూ? ఛీ! తను ఎంత పాపిష్టిది - శారద ఈవిధంగా పరిపరితెరగుల మధనపడింది. పెండ్లి కాని కన్యలాగా యిలా పుట్టింట్లో ఏకాంతంగా రోజులు గడపటం అసహ్యాం వేసిపోయింది. ఏమైనా సరే - యిక్కడనుంచి వెళ్ళిపోవాలనుకున్నది.

ఆ ఉదయాన్నే ప్రయాణమై తల్లిదగ్గరకు వచ్చింది శారద.

"అల్లుడు వచ్చి తీసి కెళ్తాడని

అతిమూత్రవ్యాధి వారం రోజులలో నెమ్మదించును

మూత్రములో అధికముగా చక్కెరపోవుట అతిమూత్రవ్యాధిఅంటారు.(Diabetes) ఇది యెంత ఉపద్రవకరమైన వ్యాధిఅంటే, దీని పాలబడినవారు ఆరోజు కారోజు మృత్యువుకు ఆసన్నమౌతుంటారు. దీనికి డాక్టర్లు ఇనసులిన్ ఇన్‌జెక్షన్ మాత్రమే కనిపెట్టారు. వాటివల్ల వ్యాధి పూర్తిగా నయం కానేకాదు. ఇన్‌జెక్షన్ల గుణము వున్నంతకాలము మాత్రం చక్కెర తాత్కాలికంగా నిలిచిపోతుంది. ఈజబ్బు లక్షణాలలో ముఖ్యమైనవి దాహం, ఆకలి తరచుగా చక్కెరతో మూత్రము బయలు వెడలటము. దురద మొదలైనవి ఈ వ్యాధి ముదిరితే రాచపుండు, కురుపులు, కంటిపొర ఇతర చిక్కులు సంభవించును. వీనస్ ఛారమ్ ఆధునిక శాస్త్రంలో అద్భుతమైన చికిత్స, దీన్ని వాడటం వల్ల వేనకు వేలమంది మృత్యుముఖంనుండి బయటపడ్డారు. దీన్ని వాడితే రెండవ లేక మూడవ రోజునుండే మూత్రములో చక్కెర తగ్గించి అత్యధికమూత్రము గూడ నివారిస్తుంది. మూడు రోజుల తరువాత మీకు బాగా తేలిక యిస్తుంది. దీనికి పత్యం లేదు. ఇన్‌జెక్షన్లు అవసరం లేదు. ఇంగ్లీషులో వివరములుగల కరపత్రానికి వ్రాయండి. ఉచితంగా పంపుతాము.

50 బిళ్లల బుడ్డి ఖరీదు రు. 6-12-0 లు

ప్యాకింగు పోస్టేజి ఉచితము

వీనస్ రిసెర్చి లేబరేటరీ,

పోస్టుబాక్సు నం. 587, కలకత్తా (A. P. W)

ఘంటారావం

(14-వ పేజీ తరువాయి)

"ప్రేమలేదా!" అందామె. భయపడుతూ భయపడుతూ అతన్ని సమీపించి, అతని రెండుచేతులూ పట్టుకుని బల్లపైన కూర్చోబెట్టింది. "ఫీబస్! ఎంతమాటన్నారు? పోనివ్వండి; నా కిప్పుడు తల్లితో పనేమిటి? నాకు మీరే తల్లీ తండ్రీ అనుకుంటాను. ఫీబస్! నావంక చూడండి. నేను నా సర్వస్వం మీ కర్పిస్తాను. నా ప్రాణాలు, నా మానం మీ అధీనం. మీరు నన్ను పెళ్ళిచేసుకోడం ఇష్టంలేకపోతే, మీదగ్గర బానిసగానే ఉంటాను. మాకు జిప్సీలకి ప్రేమకీ, స్వేచ్ఛకీ మించిన వేవీలేవు" ఇలా అంటూ ఆమె అతని భుజాలపై చేతులుంచింది. నీరు నిండి తొణికిసలాడుతున్న కన్నులతో, చిరునవ్వుతో అతని నాహ్వానించింది. అతడు పట్టరాని ఉద్రేకంతో ఆమెను గాఢ పరిష్వంగంలో బంధించివేశాడు.

అకస్మాత్తుగా ప్రియుని శిరస్సుకు పైన మరొక ముఖం ఆమె కంటబడింది. ఆ ముఖం అతి వికృతంగా భయంకరంగా కనపడింది. తళుక్కున కత్తి మెరిసింది.

క్లాడ్ ఫ్రొలో ఆవేశం అణుచుకోలేక కొయ్యతలుపులు ఎత్తి తీసివేశాడు. తీసి నిశ్శబ్దంగా వచ్చి వారిద్దరివెనుకా నిలబడ్డాడు. యువతి నోటివెంట మాటరాలేదు. గొంతెత్తి అరవాలనుకుంది; కాని ఆమెకు సాధ్యంకాలేదు. కత్తి యువకుని శిరస్సుపై పడింది. క్లాడ్ బలంగా కొట్టాడు. కెప్టెన్ ఒక్కసారి అరిచి కూలిపోయాడు. ఎస్మరాల్డా స్మృతితప్పి పడిపోయింది. స్మృతి తప్పిపోతున్న సమయంలో తన పెదవులపై నిప్పులా కాలిపోతున్న పెదవులు చుంబించడం మాత్రం ఆమెకు తెలుసు.

ఆతరువాత ఆమెకు స్పృహ రాగానే చుట్టూ సిపాయిలు మూగిఉన్నారు. క్లాడ్ లేడు. నదివైపు కిటికీ తలుపులు తెరిచి ఉన్నాయి. రక్తం దారివెంట కారుతూండగా ఫీబస్‌ని సిపాయిలు మోసుకుపోతున్నారు.

"మాయలమారి! కెప్టెన్ ఫీబస్‌ని మాయచెన్ని తీసుకొచ్చి కత్తితో పొడిచేసింది" అంటున్నారు సిపాయిలు.

(ఇంకా వుంది)

చెప్పితివిగదే?" అని అడిగింది తల్లి. శారదగుండె గతుక్కుమంది — తను పోట్లాడి వచ్చినట్లుగా తల్లి ఎక్కడ పసికడుతుందోనని.

"వారికి ఆఫీసు పనుండి రావటానికి వీలుపడలేదు కాబోలు. నేను వెళ్ళితీరాలి" అన్నది శారద, తనేదో ఒక దృఢ నిర్ణయానికి వచ్చినట్లుగా.

మరేమీ చెయ్యలేక, తల్లి 'సరే' నని వూరుకుంది. తన భర్తకు ఇష్టమైన పిండివంటలు కొన్ని తల్లి చేత చేయించుకొని, తమ్ముడ్ని తోడు తీసుకొని ఆ ఉదయాన్నే రైలు ఎక్కింది శారద.

* * *

రైలుస్టేషన్ చేరుకొనేటప్పటికి మధ్యాహ్నం 12 గంటలయింది. శారద రైలు దిగింది. ప్లాట్‌ఫారం అంతా జనంతో కిటకిట లాడిపోతున్నది. ప్లాట్‌ఫారం మీద పది గజాల దూరంలో భర్త కనుపించాడు. శారదకు పంచప్రాణాలు లేచివచ్చినట్లయినాయి. భర్త ఎవరికోసమో వెతుకుతున్నట్లు రైలంతా చూస్తూ వున్నాడు. చేతిలో కాగితపుపొట్లాం ఒకటిమాత్రం వుంది. శారద చేరువకు రాగానే మోహనరావు ఆమెకేసి చూశాడు.

"శారదా......!" అన్నాడు మోహనరావు అప్రయత్నంగా. శారద సిగ్గుతో తల వంచుకుంది.

"ఎప్పుడు బయలుదేరావు?" అన్నాడు మోహనరావు, ఇంకే విధంగా పలకరించాలో తెలియక.

"ప్రొద్దునే బయలుదేరాను" అన్నది శారద సన్నగా, పరాజయం తనదేనని ఒప్పుకొంటున్నట్లుగా.

"ఈ ఒంటిగంట బండిలో వచ్చి నిన్ను తీసికొద్దామని, స్టేషనుకి వచ్చాను. దైవికంగా నీవే కనుపించావు!" అన్నాడు మోహనరావు, 'ఓటమి నీ వొక్కదానిదే కాదు, యిద్దరిదీ' నని ధ్వనించేటట్లుగా.

అందరూ స్టేషన్ బయటకువచ్చి, ఒక గుర్రపు బండిలో యింటికి చేరారు. ఇంటికి రాగానే, తను చేయించుకొచ్చిన రకరకాల పిండి వంటలు, ఒక ప్లేట్‌లో పెట్టి భర్త ముందు పెట్టింది. మోహనరావు వాటిని ఆప్యాయంగా తింటూ, చేతిలోని పొట్లము శారదమీదికి విసిరేశాడు. శారద పైకాగితాన్ని చించి చూసుకొంది: తను కోరిన కొత్తరకం పట్టుచీరె! ఆమె హృదయం ఉప్పొంగిపోయింది. శారద తమ్ముడికి యిదంతా ఏమీ అర్థం కాకపోయినా ఎందుకో వూరికే నవ్వేస్తున్నాడు. ★

58 సం॥ లుగా లోక ప్రఖ్యాతిజెందిన
మదనమంజరి మాత్రలు
ఈ మాత్రలు స్వప్నదోషము, శీఘ్రపతనము, ధాతుక్షీణమువలన పుట్టురోగములను తొలగించి, శుద్ధ వీర్యమును పుట్టించి, ధాతువును గట్టిపరచును. అజీర్ణమును పారద్రోలి, జీర్ణశక్తిని వృద్ధిపరచును. శరీరమునందు ఉత్సాహమునిచ్చును
40 మాత్రలు వెల రు. 1-4-0 లు.
మదనమంజరి ఫార్మసీ
184, వైనాబజారు రోడ్డు మద్రాసు - 1.
బెజవాడ-శ్రీనివాస మెడికల్ స్టోర్సు-పార్కురోడ్డు
తమిళనాడ్ స్టోర్సు:
547. ట్రిప్లికేన్ హైరోడ్, తిరువల్లిక్కేణి.